# కొండల వెనక దాగిన గుండెలు

**— బొమ్మిరెడ్డిపల్లి భానుశ్రీ**

కనుచూపు మేరవరకు చుట్టూ వ్యాపించిన కొండలు— దూదిపింజల్లా తేలుతున్న మేఘాలు నెమ్మదిగా అలలు. అలలుగా తేలి వస్తున్న గాలి సోప్స్‌లో పొడవైన చెట్లు ఏ కొండలవెనుక ఏగుండెలున్నాయో ఏలోయల్లో ఏ గాధలున్నాయో—

ఎత్తుగా, విశాలంగావున్న గుట్టమీద కట్టబడిన చిన్నఇంటిముందు లాన్స్‌లో కూర్చుని ప్రకృతి ఆలపిస్తున్న మౌనగీతాన్ని నిశ్శబ్దంగా వింటూంది సౌమ్య వాలుగాపడుతున్న బంగారు నీరెండలో ఆమెలో సగభాగం వింతగా మెరుస్తూంది.

వరుసగా ఒకేకట్టుగా ఎగురుతున్న పక్షుల్ని చూస్తున్న ఆమె కళ్ళను మరో సున్నితమైన చేతులువచ్చి మూసేయి

"దీప్తి"-విడిపించుకుని. వెనక్కి చూసింది.

"ఏమిటీ, ఎవరికయినా మేఘసందేశం పంపుతున్నావా?" నవ్వుతూ ఎదురుగావచ్చి కుర్చీలోకూర్చుంటూ అంది.

నవ్వి ఊరుకుంది సౌమ్య అప్పుడే కడిగిన ముత్యంలావుంది తెల్లని పలుచని చీరలో.

"ఎల వుంది నీకిక్కడ?" బేగ్ టీపాయ్ మీద పెట్టి కుర్చీలో వెనక్కి జారిబడుతూ

"నాకిది కలో నిజమో అర్థంకావటంలేదు క్షణంలో కరిగిపోతుందో అని భయంగా వుంది. దీప్తీ, నేను...."

"డోంట్ బి సిలీ యార్. ఇది పక్కా నిజం నువ్వు నాతోనే వుంటున్నావు మళ్ళీ నువ్వు వెనక్కి ఆనరకంలోకి వెళ్ళనవసరం లేదు అసలు దానిగురించే ఆలోచించకు గతాన్ని పూర్తిగామరిచిపోయి హాయిగా అనుభవించు జీవితాన్ని...." అని లేచిలోపలికి నడిచింది.

సౌమ్య కూడాలేచి వెనకాలే వెళ్ళింది.

చీరవిప్పి మంచంమీదపడేసి బాత్రూమ్‌లోకి వెళ్ళబోతూ నిశ్శబ్దంగా నించున్న సౌమ్యని చూసింది. "ఏయ్... ఏంటాలోచిస్తున్నావు? నాకు చాలాఆకలిగావుంది" గారంగా అంది.

"ఒక్కనిమిషం... నువ్వు స్నానంచేసిరా" చురుగ్గాకదలింది వంటింట్లోకి సౌమ్య

సబ్బురుద్దుకుంటూ కూనిరాగం తీస్తోంది దీప్తి

సడన్‌గా గుర్తొచ్చేడు సుధీర్ రెండునెలల క్రితం....

"దీప్తిగారూ ఇతను సుధీర్. పాపం ఏం పాపంచేసేడో విశాఖనించి ఈలోయల్లోపడ్డాడు పెదగా జోకేసి అంతకన్నా గట్టిగానవ్వేశాడు మేనేజర్.

చిరాగాచూసింది దీప్తి. అసలు రావడం పనిష్మెంటా?, సుధీర్ వైపు చూసింది.

"కాదు నాకు చాలా సంతోషంగావుంది" నవ్వుతూ అన్నాడు.

"సుధీర్ రచయితకూడా మంచి అభ్యుదయవాది...."

అభ్యుదయవాది! అంటే?

"ఇతని మాటల్లోనూ, రచనల్లోనూ అంతా అభ్యుదయమే...."

అంతేనా!

స్టేట్‌బాంక్ స్టాఫ్‌నంతా పరిచయంచేసుకున్నాడు సుధీర్.

ఒత్తుగా పెరిగిన పచ్చగడ్డిలో.... గార్డెన్ చెయిర్స్‌లో కూర్చుని టీ తాగుతూ వేడివేడి పకోడీలు తింటున్నారు దీప్తి. సౌమ్య.

లేతనీలిరంగు మేక్సీలో ఫ్రెష్‌గావుంది దీప్తి

"గుడీవినింగ్ దీప్తీ

"హలో వెరీగుడీవినింగ్ కూర్చోండి"

"సౌమ్యా! ఇతను సుధీర్ ఇది సౌమ్య"

"హల్లో" చేతులుజోడించింది సౌమ్య నవ్వుతూ

సౌమ్య లోపలికివెళ్ళి మరోప్లేట్‌లో పకోడీలు టీ తెచ్చింది

మత్తుగా లిల్లీలవాసన

"ఇందులో నా ఆర్టికల్ ఒకటివచ్చింది చూడండి" ఏదో మేగజైన్ ఇచ్చేడు

'ప్రగతిపథంలో స్త్రీ' ఒకసారిచూసి సౌమ్య చేతికిచ్చింది దీప్తి

"చదివిచెప్పండి మీ అభిప్రాయం"

"సుధీర్ .... మొదటిసారి మిమ్మల్ని పరిచయం చేసినప్పుడు ఏదో అభ్యుదయవాదినన్నారు అసలేమిటి అభ్యుదయవాదమంటే?"

"అభ్యుదయవాదం — అంటే" మాటలకోసం తడుముకుంటున్నాడు

"అంటే-అర్థాలు, డెఫినిషన్లు అక్కర్లేదు మీవుద్దేశ్యంఏమిటో చెప్పండి"

ఆలోచిస్తున్నాడు సుధీర్.

"అయ్యో! రచయితగారూ ఒకమాట గురించి అంతఆలోచించడమెందుకండీ! ఆచరణగురించి ఆలోచించండి స్త్రీలఅభ్యుదయం గురించి వారినేదో వుద్ధరించాలని ప్రేమ వివాహాలు కులాంతర వివాహాలు, విధవా వివాహాలు జరగాలని చాల గొప్పగా రాస్తారు.

**నాలుగేళ్ళు అలా ఏమార్పులేకుండా గడిచిపోయేయి. అనుకోకుండా దీప్తి వచ్చింది ఒక రోజు. కాని అప్పటికి నాన్నపోయేక— సవితి తల్లి తమ్ముడు— ఆ పశువు నామెళ్ళో తాళికట్టేశాడు. నాకన్నా పన్నెండేళ్ళు పెద్దవాడు నల్లగా, మోటుగా, అసహ్యంగా భయంకరంగాఉండేవాడు.**

నిజంగా జీవితంలో అలాచేసుకునే ధైర్యం వుందా మీకు? అదిలేదినాకు. మీరు రచనలు చెయ్యడమే మానుకోండి మీ ఆదర్శాల్ని ఆలోచనల్నీ పాత్రలకి ఏభైకీ కక్కుర్తిపడి అమ్ముకోకండి"


"నన్ను అపార్థంచేసుకుంటున్నారు నేనెప్పుడూ అలాంటివాటిగురించి ఆలోచించలేదు ఏదోసరదాకి రాస్తున్నానంతే కథలు."

"సరదాకి కథలురాసి అంత టైము వేస్టుచేసుకోవడమెందుకండీ హాయిగా ఎన్నెన్నో పనులుచేసుకోవచ్చు మీసరదాకోసం ఎంతోమంది పాఠకుల్ని తప్పుదారిపట్టించడం అన్యాయము"

"మీరేంచదవరా నవలలు, కథలు"

"చదవను ... ప్రపంచంలో చదవవలసినవీ, చూడవలసినవీ, తెలుసుకోవలసినవీ ఎన్నో వున్నాయి నా ఆశలు, ఆదర్శాలు తీరాలంటే ఈఒక్క జీవితకాలం ఎలాసరిపోతుందా అనిపిస్తుంటుంది. అలాంటిది ఈనాటి చౌకబారు సాహిత్యాలుచదవడం, పైనాకిచెల్లని ఆదర్శాలు వల్లించడం నాకు పడదు"

"సౌమ్యగారూ మీరేం మాట్లాడ్డంలేదు"



సౌమ్యవైపుతిరిగి అన్నాడు

నవ్వి ఊరుకుంది

"వేలీఅంతా చూడాలనిలేదా మరి

దీప్తివైపుచూసినవ్వింది నిశ్శబ్దంగా.

"దీప్తీ, రేపు ఆదివారంకదా లోయంతా చూద్దాం బుర్రాగుహలు, అనంతగిరి, అసలు అరకు పల్లెటూరు"

"కాని నేను రాలేను నాపరీక్షలు ఇంక పదిహేనురోజుల్లో కొచ్చాయి మీకు తెలుసుకదా నేను సోషియాలజీ సీరియస్ గాస్తున్నాను. సౌమ్యని తీసుకుని మీరు వెళ్ళండి"

ఇబ్బందిగాచూసింది సౌమ్య "దీప్తీ నువ్వు లేకుండా

"మరేం ఫరవాలేదు సుధీర్ నిన్ను తినేయడులే" గలగలా నవ్వింది

ఏం మాటాడలేదు సౌమ్య ఆమెవైపు చూశాడు సుధీర్. ఆమెకళ్ళు నిశ్శబ్దంగా ఏ భావంలేకుండావున్నాయి

లేవాడతను "సరే వెళ్ళితే ముగ్గురం వెళ్దాం లేకపోతే అందరం మానేదాం"

రాత్రి పదిగంటలు

సన్నగా పొడుగావున్న దీప్తి భుజాలమీద ప్రేలాడుతున్న జుట్టునుఅదేపనిగాదువ్వుతోంది. దీప్తినే చూస్తుంది సౌమ్య.

ఇదరి మనసుల్లో సుధీర్

"దీప్తీ నీపెళ్ళయి వెళ్ళిపోతె నేను...."

అద్దంముందుకూర్చుని క్రీమ్రాసుకుంటూ అంది దీప్తి "సౌమ్యా నీకెంతో మంచి భవిష్యత్తు వుందామని నాతొతెచ్చేశాను నేనేదో గొప్ప ఎడ్వెంచర్ చేస్తున్నానని నాతలకుమించిన భారాన్ని నెత్తిమీదవేసుకున్నానని నేననుకోవడంలేదు. నాబాధ్యతవిది నేనెప్పుడూ పారిపోను. మరిచిపోను నీకెవరినయినా చేసుకోవాలనిపిస్తేచెప్పు ఇష్టంలేకపోతే నువ్వెప్పటికీ నాతోనే వుండిపోదువుగాని" సౌమ్య పక్కకొచ్చి పడుకొంటూ అంది. "ఇంకెప్పుడూ నా పెళ్ళివిషయం మాట్లాడకు నాకన్న పెద్దదానివి నీతరవాతే నా పెళ్ళి ఈవిషయంలో ఎలాంటి అనుమానాలు, భయాలు పెట్టుకోకు ఓకే."

సౌమ్య మనసులో అట్టడుగుపొరల్లో ఏదో కదలిక,

* * *

కొండవాలుమీంచి నెమ్మదిగా నడుస్తోంది సౌమ్య. ఎటు చూసినా కొండలు- ఆకుపచ్చటి వెల్వెట్ కార్పెట్ పరచినట్టు— లోయలు–చిన్న చిన్న రాళ్ళను, గుట్టలను దాటుకుంటూ ప్రవహిస్తున్న సెలయేరు.

నీటిలోకిదిగి రాళ్ళనుదాటుకుంటూ అటువైపు ఒడ్డుచేరింది.. కొంతదూరం ముందుకు నడిచి రోడ్డుమీదకొచ్చింది.. చల్లగా గాలి కిమ్ముకొస్తున్న నల్లటి మబ్బులు సూర్యుణ్ణి పడమటివైపుకి తరిమికొడుతున్నాయి

రోడ్డుపక్క ఎండిన చెట్టుకొమ్మమీద ఒకే ఒక పిట్ట. సింగిల్ షర్ పాకోలా..

"హలో సౌమ్యగారూ." ఎదురుగా సుధీర్ క్షణంసేపు ఆనందంతో మెరిసాయి కళ్ళు.

"బావున్నారా!.... ఎక్కడ్స్ అయేగా అరకులో"

ఇలాంటి సమయంలో అతను కలవడం హాయిగా వుందామెకు

"దీప్తి లేదు కదా బోరుకొట్టడం లేదూ"

"చాలా.... అందుకే ఇలా బయల్దేరేను...."

తియ్యగా, హస్కీగా వున్న ఆమె గొంతు మరీ, మరీ వినాలనిపిస్తూందతనికి

"ఇప్పుడు మీ యింటికి మా యింటికి మధ్యలో వున్నాం.... ఎవరింటి కెళ్దామో చెప్పండి...."

నవ్వేసిందామె "కాసేపిలా బయటే తిరిగి ఎవరిళ్ళకువాళ్ళు వెళాం"

పొడవైన చెట్ల మధ్యనించి నడుస్తున్నారు గన్నేరు పూలవాసనలను మోసుకొస్తున్న గాలి ఆహ్లాదకరమయిన వాతావరణం– తమతోపాటు ఆనందాన్ని పంచుకుంటున్న ప్రకృతి

"ఏమయినా మాటాడండి"

ఏవేవో మాట్లాడాలనుంది ఇంకెన్నో వినాలనుంది

"మీగురించి ఏమయినా చెప్పండి ఆరోజు అనుకోకుండా దీప్తి ఇంటో మిమ్మల్ని చూడం తప్ప– మీ గురించి ఏం తెలీదు—"

ఏం మాట్లాడలేదామె మౌనంగా నడుస్తోంది—

టపటపా చినుకులు మొదలయేయి "రండి ఇక్కడికి మా యిల్లు దగరే" గబగబానడుస్తూ ఇల్లు చేరుకునేలోగా బాగా తడిసిపోయేరు

రెండు గదులున్న చిన్నయిల్లు .. ముందు గదిలో మంచం. రెండు కుర్చీలు. ఆమెకో తువ్వాలిచ్చి– లోపలికెళ్ళేడతను. కొంచెం సేపటో లుంగీ, షర్టు వేసుకుని వచ్చేడు. పొడవైన జడను పూర్తిగావిప్పి తువ్వాల్తో తుడుచుకుంటూ కిటికీలోంచి– ప్రపంచాన్ని కప్పేస్తున్న చీకటిని చూస్తోంది. తెల్లటి ఆంధ్రా హేండ్లూమ్ చీర పూర్తిగా తడిసిపోయింది

బయట అమృతంలా కురుస్తోంది వాన

ఇద్దరి మధ్య అరడుగుల దూరం

ఎక్కడో హృదయాంతరాళాల్లో.... మధురంగా వినిపిస్తున్న సంగీత ధ్వని

కొత్తగా, మత్తుగా వుందీ అనుభూతి ఇద్దరికీ....

మంచంమీద వున్న పుస్తకాన్ని తీసి చూసిందామె. 'అమృతం కురిసిన రాత్రి'. ఆమె హృదయమంతా అమృతంతో తడుస్తోంది.

"మీరు వయొలిన్ వాయిస్తారా" బీరువామీద పెట్టి వున్న వయొలిన్ చూస్తూ అంది.

"అవును మీకిష్టమా వయొలిన్ అంటే."

"వయొలినే కాదు సంగీతాన్ని పలికించే ఏ సాధనమన్నా ఇష్టమే."

"అయితే నేనువాయిస్తాను మీరుపాడండి"

నేనా!— నాకు పాటలు రావే" నవ్వుతూనే అన్నా– ఎక్కడో విచారపు రేఖ.

"నేన్నమ్మను—ఇంత తియ్యని గొంతుంది మీకు"

"నిజంగానేరావు. సంగీతమంటే నాకెంతో ఇష్టం కాని నేర్చుకునే అవకాశమే రాలేదు"

"పోనీ నేను నేర్పుతాను నేర్చుకుంటారా"

"ఓ తప్పకుండా" చిన్నపిల్లలా ఆనందంగా అంది

"మరి నాకేమిస్తారు."

ఏమిస్తాను. ఏమిస్తాను గుండెల్లో అర్థం కాని అలజడి



## ప్రయత్నం

సినీతార సుబ్బశ్రీని ఇంటర్వ్యూ చేస్తున్నాడు సినిమా విలేకరి విఠల్‌రావు.

"మీరు సినిమాలలో చేరకముందు ఏంచేస్తూండేవారు?" అడిగాడు

"సినిమాల్లో చేరడానికి ప్రయత్నిస్తూ వుండేదాన్ని" హాయిగా నవ్వేసింది సుబ్బశ్రీ

–వి మల్లిఖార్జునరావు (తెనాలి)

"మీ యిష్టం మీరే అడగండి ఏదయినా"

"తరువాత మరి కాదనకూడదు."

"అనను"

ఒక్క క్షణం ఏదో ఆలోచించి—" సరే సమయం రానీండి. అడుగుతాను"

హఠాత్తుగా కరెంటుపోయింది. రెండు కొవ్వొత్తులు వెలిగించి ఇద్దరి మధ్యా పెట్టేడు. కొవ్వొత్తి వెలుగులో విరబోసుకున్న జుత్తు మీద మొహంమీద వున్న నీటి బిందువులు ముత్యాలా మెరుస్తున్నాయి

ఏదో ఎగయిటింగ్‌గా థ్రిల్లింగ్‌గా వుందతనికి జీవితంలో ఎప్పుడూ ఎదురవని పరిస్థితి

"వేడి వేడిగా కాఫీ వుంటే బావుండేదికదా"

"అన్నీ ఎక్కడున్నాయో చెప్పండి.. నేను చేస్తాను."

"అబ్బే మీరెందుకు? మీగలా మాటాడుతూ వుండండి. నిముషంలో చేసాను నేను."

వుత్సాహంగా లోపలికి నడిచి మరో కొవ్వొత్తి వెలిగించి స్టౌవ్ వెలిగించేడు.


"నాకు చిన్నప్పటినించి- అంటే కాలేజీ చదువు మొదలెట్టినప్పట్నించీ వేరే వుండడం అలవాటు అందుకే వంటకూడ చేసుకోవడం వచ్చేసింది."

"మరి మీ అమ్మా. నాన్నా."

"విజయవాడ దగ్గర చిన్న టవున్‌వుంది. నాన్నది వ్యవసాయం. మా యింటో ఎమ్. కామ్ వరకు చదువుకున్నదినేనొక్కణ్ణే. కాలేజీ చదువంతా విశాఖలోనేగడిచింది.

హామీ!

✻అయ్యెన్సర్✻





### ఎందుకు ?

చర్మవ్యాధుల స్పెషలిస్టు చందాన్ని కలిశాడు మిత్రుడు సూర్యం.

"చర్మవ్యాధుల ఎందుకు స్పెషలైజ్ చేశావు ?" అడిగాడు

"మూడు కారణాలున్నాయి అర్ధరాత్రీ అపరాత్రీ ఎవరూ పిలవరు ఆ జబ్బుతో ఎవరూ చావరు అలాని ఎవరికీ నయం కాదు...." చెప్పాడు డా॥ చంద్రం

—పి ఆర్ బద్దిగం (కరీంనగర్)

"వెంటనే ఈ వుద్యోగం దొరికిందా?"

"లేదు ఒక సంవత్సరం నిరుద్యోగిగా వున్నాను. తరవాత కొన్నాళ్ళు ఒక ట్యుటోరియల్ కాలేజీలో పనిచేసేను కొన్నాళ్ళు ఒక ప్రెస్‌లో పనిచేసేను. పెళ్ళిచేసుకోమని అమ్మ నాన్న గోల— వుద్యోగం ఒకటిలేదుగాని— పెళ్ళికేం తొందరా? మరో రెండేళ్ళుపోయేక ఈ వుద్యోగం వచ్చింది. నా పెళ్ళి విషయం నాకే వదిలేయమని— నాక్కావలసిన అమ్మాయిని వెతుక్కుంటూ ఇంతదూరం వచ్చేశాను నవ్వుతూ ఆమె కళ్ళల్లోకి చూసేడు..

మౌనంగా కళ్ళు దించుకుంది సౌమ్య హృదయంలో ఆనందతరంగాలు వుత్సాహంగా ఎగిరిపడుతున్నాయి

రెండు కప్పుల్లో కాఫీపోసి. ముందుగదిలోకి వచ్చేడు....

వర్షం. వర్షం.. వర్షం.

"ఈ వర్షం తగ్గేటట్లులేదు." కుర్చీలో కూర్చుంటూ అంది సౌమ్య.. వద్దు ఈ వర్షం తగ్గకూడదు. తగితే. తగ్గిపోతే..

తగ్గిపోతే.. ఆమె వెళ్ళిపోతుంది. ఇలా జీవితాంతం కురవనీ ఈవాన.

"మంచి సాయంత్రాన్ని పాడుచేసిందికదా, సుధీర్"

"లేదు.... నాకు చాలా బావుంది.... ఇలాగే బావుంది"

కప్పుకింద పెట్టి వయొలిన్ అందుకున్నాడు. "ఏం వాయించమన్నారు. కానీ సినిమా పాటలు వాయించలేను నేను.."

"పరవాలేదు. ఏదో ఒకటి వాయించండి."

వేడికాఫీ వెచ్చగా దిగుతోంది గుండెల్లోంచి.

అతను వాయిస్తున్నదేమిటో అర్థం కావడం లేదు.... అయినా ఆ ధ్వని తరంగాలు— ఆమె హృదయంలో లోపలికి.... లోలోపలికి దూరి మత్తుగా నిద్రపోతున్న సున్నితమయిన తంత్రుల్ని కదిలిస్తోంది....

అతను చాల కాన్సెంట్రేటింగ్‌గా వాయిస్తున్నాడు.... ఎక్కడెక్కడో విహరిస్తోందామె హృదయం సంగీతం ఆగింది వర్షం మాత్రం ఆగలేదు

"చాల.... చాల బావుంది. ఇంతదగ్గరగా ఇంత హాయిగా వినెప్పుడూ వినలేదు. ఎప్పుడో నా చిన్నప్పుడు...." ఆగిపోయిందామె.

"ఆఁ.... చిన్నప్పుడు" ఆసక్తిగా అడిగేడు.

"ఎప్పుడో ఏదో వుత్సవాల్లో— ఏదో ప్రోగ్రాంలో విన్నానంతే" ఆమె మొహంలో విషాద రేఖలు.

"చెప్పండి.... నేనిందాకే అడిగేను మీగురించేమయినా చెప్పండి సందేహం ఎందుకూ?" ఆమెవైపు చూస్తూ లాలనగా అన్నాడు. "నేను అర్థం చేసుకోగలను".

"సుధీర్ గారూ, నాగతం అంతా ఓ పీడకల. ఒక నెల్లాళ్ళ క్రితమే నేనీ అసలైన లోకంలోకి వచ్చేను. అది తలుచుకోవడమే భయం నాకు" బాధగా అంది.

"పోనీండి. ఇప్పుడు మీరేం చెయ్యదల్చుకున్నారు?— పెళ్ళి చేసుకుందామనుకుంటున్నారా?"

విరక్తిగా నవ్వింది "పెళ్ళి, నన్నెవరు చేసుకుంటారు?"

వుత్సాహంగా అన్నాడతను "మీకేంతక్కువయింది చేసుకోకపోవడానికి? పోనీ మిమ్మల్నెవరయినా చేసుకుంటామని వచ్చేరనుకోండి"

."ఏమనాలో మీరే చెప్పండి". కుర్చీలో ఇబ్బందిగా కదిలి అంది సౌమ్య "నాకు పదమూడేళ్ళ వయసులో పెళ్ళయింది. అతన్ని చూసేనే నాకు భయం. అసహ్యం. అతన్తో నేను వెళ్ళకపోయేసరికి చూసి చూసి మరో అమ్మాయిని చేసేసుకున్నాడు— నాలుగునెలల క్రితం ఒక లారీ ప్రమాదంలో చనిపోయాడు"

దూరంగా ఎక్కడో పిడుగుపడింది— భయంకరమయిన శబ్దంతో.


"అయితే మీరు ?" ఆశ్చర్యంగా ఆమె నుదుట ఎర్రటి తిలకం చూస్తూ అన్నాడు.

"అవును అందరి దృష్టిలో నేను విధవని. కాని— అతనితో నాకే సంబంధంలేదు అతని మొహం కూడ గుర్తులేదు ఎప్పుడో నాయిష్టాయిష్టాలతో సంబంధం లేకుండా తెలిసీ తెలియని వయసులో నా మెడలో తాళికట్టిన నేరానికి ఎవరికోసమో నేను విధవ వేషం ఎందుకు వెయ్యాలి, నా యిష్టాన్ని. కోరికల్ని ఎందుకు సమాధి చెయ్యాలి?"

కొత్తగా. ఆశ్చర్యంగా చూస్తున్నాడామెవైపు సుధీర్.. "దీప్తి మీకెప్పటినించి తెలుసు?"

"చిన్నప్పట్నుంచి దీప్తి అమ్మ, నాన్న కులాంతర వివాహం. వారితో ఎవ్వరూ మా కుటుంబం కూడ సరిగా మాట్లాడేవారుకాదు నాకు మాత్రం రంగురంగుల గౌనువేసుకుని, తెల్లగా. షపిగా, బాబ్డ్‌హెయిర్‌తో చురుగ్గా వుండే దీప్తి అంటే చెప్పలేని ఇష్టం నాకన్న రెండు క్లాసులు తక్కువగా వుండేది ఇంట్లో

మెప్పుదల..



వారికి తెలీకుండా ఎక్కువ విషయం దీప్తి తోనే గడుపుతుండేదాన్ని తన మాటలు, చేతలు నాకెంతో వుత్సాహంగా ఆసక్తిగా వుండేవి. కాని కొన్నాళ్ళకి వారు హైద్రాబాద్ వెళ్ళిపోయేరు.

దీప్తి వెళ్ళిపోయేక నా జీవితంలో వెలుగే పోయింది. కాని అప్పుడప్పుడు దీప్తి రాసే వుత్తరాలు నాకెంతో వుత్సాహాన్నిస్తుండేవి—వుత్తేజపరుస్తుండేవి

నాలుగేళ్లు అలా ఏమార్పులేకుండా గడిచిపోయేయి అనుకోకుండా దీప్తి వచ్చింది ఒక రోజు. కాని అప్పటికి నాన్నపోయేక—సవితి తల్లి తమ్ముడు—ఆ పశువు నామెళ్ళో తాళి కట్టేశాడు. నాకన్నా పన్నెండేళ్ళు పెద్దవాడు, నల్లగా, మోటుగా, అసహ్యంగా వున్న వాణ్ణి చూస్తే రాత్రి కల్లోకొచ్చేవాడు భయంకరంగా. ఒంటరిగా వున్నప్పుడు నాతో చాలా అసభ్యంగా మాట్లాడేవాడు.... మోటుగా ప్రవర్తించేవాడు వాడినించి తప్పించుకోవడం పెద్ద గండం అయిపోయింది. స్కూలుకెళ్ళడం కూడా మానేశాను చివరిరోజు తెగించి గట్టిగా చెప్పేశాను నేను చచ్చినా వాడితోపోనని. వాడలిగి వెళ్ళిపోయి మరో అమ్మాయిని చేసుకొన్నాడు. పీడ విరగడయిందనుకుంటే మరో కొత్త సమస్య వచ్చిపడింది. పిన్ని సాధింపులు ఎక్కువయేయి ఊర్లోవాళ్ళందరికి నేనో వింత జంతువునయేను అసలే మాది శ్రీకాకుళం దగ్గర ఒక పల్లెటూరు అలాంటి సమయంలో దీప్తి రాగేసరికి నాకెంతో ధైర్యం వచ్చింది. అంతా చెప్పేను తనతో దీప్తి ఎంతో వుద్రేకపడింది. పిన్నినీ, వాణ్నీ తీవ్రంగా తిట్టింది. నన్ను తనతో వచ్చేయమంది. ఇంకేం ఆలోచించకుండా... కాని పిన్ని దీప్తిని.... నాకున్న ఒకే ఒక ఆధారాన్ని, ఆశాదీపాన్ని ఆర్పేయాలని చూసింది దాన్ని వెళ్ళిపోమని నేనే బతిమాలుకున్నాను ...


అప్పటినించి వుత్తరాలు మరింత ఎక్కువయేయి నాకెంతో ధైర్యాన్నిచ్చేది. రెచ్చగొట్టేది. మెట్రిక్‌కి కట్టమని పుస్తకాలు పంపింది. కాని పగలంతా గాడిదచాకిరీచేసి రాత్రి పుస్తకం తెరిచేసరికి కళ్ళు మూసుకుపోయేవి. కలల్లో తియ్యగా దీప్తి కనిపించేది


అలా మరికొన్ని సంవత్సరాలు—

దీప్తి బియ్యే పాసయి ఈ వుద్యోగం సంపాదించుకుంది. ఇంకా ముందుకు చదవకుండా కేవలం నాకోసమే... నన్నుమర్చిపోకుండా మళ్ళీ నాదగ్గరకొచ్చింది ఎంత స్మార్ట్‌గా వుందని! అప్పటికి నా పరిస్థితి ఎలావుందంటే ఆ పశువు—పిన్ని తమ్ముడు—పీకలమొయ్యా తాగి అర్ధరాత్రి రోడ్డుమీంచి నడుస్తూంటే లారీ గుద్దేసింది ఊరంతా నన్ను దురదృష్టవంతురాలని—విధవ వేషం వేయించి—ఆనందించేరు మరింత దిగజారింది నా స్థితి. పిన్ని నన్ను ఒక బ్రోతల్ కంపెనీకి అమ్మేయాలని బేరంపెట్టింది. ఆరోజే అతను వచ్చేడు నన్ను తీసుకుపోడానికి. నేనెంతో ఏడ్చి మొత్తుకుని గదిలోకిపోయి గడియపెట్టుకున్నాను అప్పటికతనికేదో సర్ది చెప్పి పంపేసి నా గది తలుపులు బయటినుంచి తాళంవేసింది పిన్ని. ఆత్మహత్య చేసుకోడానిక్కూడా ఏ సాధనంలేదు నాకక్కడ...."

ఆగింది సౌమ్య. వర్షం తగ్గుముఖం పడుతోంది. తలొంచుకొని వింటున్నాడు సుధీర్. చీకట్లో అతని మొహంలో భావాలు తెలియడం లేదు.

ఇదిగో.... బి.ఎస్.ఆర్



తప్పితే

"ఏమండీ! తప్పనదగ్గర్నుంచే అమ్మాయికి వంట్లో ఏమీ బాగాలేదండి జ్వరం, వాంతులు ఒకటే ఏడుపు...." ఆందోళనగా అంది తాయారమ్మ తాతారావుతో....

"ఓ పిచ్చిమొహమా! అది తప్పింది పరీక్షకాదే, నెల...." చెప్పాడు తాతారావు

—సత్యశ్రీ (తెనాలి)

"అప్పుడొచ్చింది దీప్తి. పరిస్థితి గ్రహించి పిన్ని ఎదురుగానే ఆ గది తాళాలు బద్దలు కొట్టించి, నన్ను కట్టుబట్టలతో—పిన్ని తిట్లు—భయంకరంగా తరుముతుంటే బలవంతంగా లాక్కొచ్చేసిందిక్కడికి. నేను కలలోకూడ ఊహించని జీవితాన్నిస్తూంది. ఇప్పుడింక భవిష్యత్తుగురించి నాకింకే బెంగా లేదు.... అన్నిటికీ దీప్తి వుందినాకు".

ఆగింది సౌమ్య తనేనా ఇన్ని మాటలు మాట్లాడింది! ఎవరో తరుముకొస్తున్నట్టు అదంతా ఎలా చెప్పింది!

దీప్తి అంటే ఎంతో గౌరవం, వున్నతభావం కలిగేయి సుధీర్‌కి.

వర్షం పూర్తిగా వెలిసింది. రాత్రి పదయింది. సౌమ్య లేచింది


ఇద్దరూ బయటకొచ్చేరు. వెన్నెల నైలాన్ తెరలోంచి చూస్తున్నట్టుగా వుంది ప్రకృతి నిశ్శబ్దంగా చెట్ల ఆకులు విడుస్తున్న కన్నీళ్ళ చప్పుడు

బురదగా వుంది నేలంతా గబగబా నడుస్తున్నారు సుధీర్... వెనకే సౌమ్య. అతన్నందుకోలేక జారిపడబోయింది.

"సారీ"—వెనక్కి తిరిగి ఆమె చెయ్యందుకున్నాడు

ఈ చెయ్యి జీవితాంతం ఇలా వుండిపోతే

ఇంటికొచ్చేదాకా తనచెయ్యి అతని చేతిలోనే... మరింకేం మాట్లాడకుండా వస్తానని చెప్పి వెంటనే వెనక్కి వెళ్ళిపోయేడతను.



అరవం

"మేం ఇంట్లో అరవం. మాట్లాడతా," అన్నాడు నరేశం, వెంకటేశంతో.

"మేం మాత్రం అరుస్తామను కున్నావా?" కోపంగా అన్నాడు వెంకటేశం

-వి. మల్లిఖార్జునరావు (తెనాలి)

వారంరోజుల తరవాత- మళ్ళీ కుండపోతగా వర్షం కురుస్తున్న రాత్రి....

దీప్తి, సౌమ్య ఒకరికి తెలియకుండా ఒకరు సుధీర్ కోసం ఎదురు చూస్తున్నారు.

టక్....టక్....టక్....ఇంకాస్త గట్టిగా....

ఒక్కసారే ఇద్దరూ లేచారు. దీప్తి తలుపు తీసింది.

వర్షంలో పూర్తిగా తడిసి ముద్దయినట్టున్న ఒక వ్యక్తి....వెంటనే లోపలికొచ్చి మళ్ళీ తలుపు మూశాడు అతను వేసుకున్న రెయిన్ కోటునించి జారుతున్న నీళ్ళతో నేలంతా తడుస్తోంది. కేప్ తీసి మొహంమీద వున్న నీటిని చేత్తో తుడుచుకున్నాడు కొవ్వొత్తి వెలుగు స్పష్టంగా పడింది మొహంమీద. అతని మొహంలో ఏదో ఆతృత. ఆలపట....

"సుధీర్...."

గబగబా లోపలికివెళ్ళి తువ్వాలుతెచ్చిచ్చింది సౌమ్య.

"కూర్చోండి"

వినిపించుకోలేదతను....

"ఒకి మాట చెప్పడానికొచ్చేను"

ఆతృతగా, ఆసక్తిగా చెవులురిక్కించే రిద్దరూ

"నేను.... నేను.... సౌమ్యను పెళ్ళిచేసుకోవా లనుకుంటున్నాను"

సౌమ్యమొహంలో ఆశ్చర్యం, ఆనందం.... ఇంకా ఏదో అర్థంకాని భావాలు....

దీప్తి మొహంలో వెయ్యి జ్యోతుల కాంతి

"ఓ....కంగ్రాచ్యులేషన్స్ సౌమ్యా!" చిన్నగా అరిచి గట్టిగా కౌగలించుకుంది. ✱


'క్లాసులు ప్రారంభమయినవి'

**1982 ఫిబ్రవరి 20, 21 తేదీలలో**

6వ తరగతిలోనికి ప్రవేశ పరీక్షలు జరుగును

# సైనిక స్కూలు

## కోరుకొండ, (ఎ. పి.)

★ బాలుర వయస్సు 1982 జూలై 1వ తేదీనాటికి 10-12 సంవత్సరముల మధ్య నుండవలెను డిఫెన్సులోని, ఎక్సు సర్వీసు ఉద్యోగుల, సర్వీసు ఉద్యోగుల పిల్లలకు మరియు షెడ్యూలు కులముల వారికి ప్రత్యేక రిజర్వేషనులు కలవు.

★ కోరుకొండ సైనిక స్కూలుతో సమానముగా ప్రారంభించి చక్కటి హాస్టల్స్ వసతితో పై పరీక్షలకు ఇంగ్లీషు మరియు తెలుగు మీడియం ఒలో శిక్షణ విచ్చుటలో పేరెన్నికగన్న దక్షిణ భారత దేశమునందలి ప్రప్రథమ విద్యా సంస్థ.

ఫోన్ : 22084



## శ్రీ విద్యా విహార్

(ఆదర్శ గురుకుల విద్యా సంస్థ)

లలితానందనగర్, రింగ్ రోడ్. గుంటూరు-522006

బ్రాంచి : దాసరివారివీధి, (కనకదుర్గాటాకీసు ఎదురువీధి)

విజయవాడ-2

ప్రతి సంవత్సరము అత్యుత్తమ ఫలితాలకు, సైనిక స్కూలులో చదువు వందలాది మా విద్యార్థులే మీకు నిదర్శనము.

**ఇంగ్లీషు, తెలుగు మీడియంలో నర్సరీ నుండి 10వ తరగతి వరకు క్లాసులు కలవు.**

★ **P.E.T.** లు, హాస్టలు వార్డెనులు కావలెను.